అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 24 అక్టోబర్ 2025 పేజీలు : 04

- పాలకవర్గం వున్నట్లా.. లేనట్లా..?
- 3 నెలలుగా 'కార్పొరేషన్'కు రాకుండా వుండడంలో ఆంతర్యమేమిటీ..!
- ప్రజా సమస్యలపై చేతులెత్తేసిన 'పాలకవర్గం'
- సోషల్ మీడియా, వాట్సప్‌లకే పరిమితం అవ్వడమే తప్పా ప్రజల్లోకి వెళ్లిన దాఖలాల్లేవ్..?
- ఇదండీ..! మేయర్ 'వసీం'.. డిప్యూటి మేయర్ 'వాసంతీ'లపై నగరవాసుల్లో చర్చ.!!

ఔను..!

నగర మేయర్ వసీం

డిప్యూటీ మేయర్ వాసంతీ

వీళ్లిద్దరూ కనబడుటలేదే..?

అనంతపురం అక్టోబరు 23 ప్రభాతవార్త

ఔనూ... వీళ్లిద్దరూ కనబడుటలేదే..? వీళ్లు పాలకవర్గంలో వున్నట్లా.. లేనట్లా..? 3 నెలలుగా నగర పాలకసంస్థకు రాకుండా వుండడంలో ఆంతర్యమేమిటీ..! నగర ప్రజల సమస్యలపై చేతుత్తేసి.. అపుడపుడూ.. మేము వున్నాం అన్నట్లు.. సోషల్ మీడియా, వాట్సప్‌లలో కనబడడం తప్పా... నగరంలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారం కోసం ఏనాడు కనబడుటలేదే..? అంటూ నగరప్రజలు చర్చించుకుంటున్నారు..

వివరాల్లోకి వెళితే, నగర మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్యలు దాదాపు మూడు నెలల నుంచి నగరపాలక సంస్థకు రాకుండా ఛాంబర్లకు తాళాలు వేయడం నగర ప్రజలకు దర్శనమిస్తున్నాయి. పాలకవర్గంలో స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు చేపట్టాల్సిన చర్యలపై మేయర్ కీలకంగా వ్యవహరించాల్సిన అవసరం వుంది. అయితే నెలలో రెండు, మూడు రోజులు, అదీకూడా అరగంట, గంటసేపు మేయర్ ఛాంబర్‌కు వచ్చి వెళుతున్నట్లు కార్యాలయంసిబ్బంది చెపుతుండగా, డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య మాత్రం దాదాపు మూడు నెలలుగా ఛాంబర్ తలుపులు తీసుకోని దుస్థితి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత స్థానిక సంస్థల్లో ప్రతిపక్ష పార్టీ అయిన వైఎస్ఆర్ పార్టీ ప్రజాప్రతినిధులు అధికారంలో కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ తరుణంలో ప్రజల్లోకి వెళ్లి ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి బాటలు వేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. అయితే గత మూడు నెలలుగా కనీసం పాలకవర్గం ఎక్కడా ప్రజల్లో పర్యటించిన దాఖలాలు లేవు. కనీసం ప్రతిపక్షపాత్రలోనైనా ప్రజల్లోకి వెళ్లితే, త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా ఓట్లు అడిగేందుకైనా వైఎస్ఆర్ పార్టీకి అర్హత వుంటుందని పలువురు పార్టీ అభిమానులు చర్చించుకుంటున్నారు. ఇటు నగరపాలక సంస్థకు రాకుండా, అటు ప్రజల్లోకి వెళ్లకుండా, అధికారులను ఫోన్లలో దబాయించి, వారి పనులను కూడా సక్రమంగా చేయకుండా మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారన్న అపవాదు పాలకవర్గం ఎందుర్కోంటోంది. ఇప్పటికే ఒక స్టాండింగ్ కమిటి నిర్వహించగా, రెండవది ఈ నెల 25న నిర్వహించబోతున్నారు. ముందు కమిటిలో అంశాలు ఆమోదించబడ్డట్టా.. లేదా.. అన్నది కూడా ప్రశ్నార్థకంగా మారింది. 6నెలలకు ఒకసారి సాధారణ సమావేశం నిర్వహించి, ఆయా డివిజన్ల పరిధిలో కార్పొరేటర్లు ద్వారా సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిండగా ఇపుడు దాదాపు 8నెలలు గడుస్తున్నా సమావేశం ఏర్పాటు చేయకుండా ప్రజా సమస్యలను గాలికి వదిలేసినట్లుగా పాలకవర్గం వ్యహరిస్తోందన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమౌతున్నాయి.

ఇలాంటి తరుణంలో కమిషనర్‌గా బాలస్వామి, డిప్యూటి కమిషనర్‌గా డాక్టర్ పావనిలు అనంతపురం నగరంపై ఎలాంటి అవగాహన లేకున్నా బాధ్యతులు స్వీకరించి తమదైన శైలిలో విధులు నిర్వర్తిస్తున్నారు. వీళ్లు బాధ్యతలు స్వీకరించి దాదాపు 9నెలలు అవుతోంది. గతంలో 7నెలల్లో 5మంది కమిషనర్లు పనిచేశారంటే రాజకీయ ఒత్తిడులు ఎలా వుంటాయో నగరవాసులకు అర్థమౌతుంది. అంతేకాకుండా అసిస్టెంట్ కమిషనర్‌తో పాటు ప్రధాన విభాగాలైన ఆరోగ్య విభాగం, టౌన్‌ప్లానింగ్ విభాగాల్లో విభాగధిపతుల పోస్టులు ఖాళీ వున్నాయి. ఈ తరుణంలో కమిషనర్, డిప్యూటి కమిషనర్‌లు తమదైన శైలిలో కార్యాలయంలోని అధికారులను, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ఇటు ప్రజల్లో, అటు ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా విధులు నిర్వర్తించడం ఆషామాషీ విషయం కాదు. ఓ వైపు అధికార కూటమి ప్రజాప్రతినిధులు, కూటిమి ఛోటా నాయకుల ఒత్తిడులు, మరోవైపు పాలకవర్గంలో వున్న ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్ల ఒత్తిడులను అధిగమిస్తూ విధులను నిర్వర్తించే అధికారులపై మేయర్ వసీం ఆరోపణలు, విమర్శలు సోషల్‌మీడియా ద్వారా మానసిక ఒత్తిడికి గురిచేయడం ఎంతవరకు సమంజసమని పలువురు రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కార్యాలయంకు వచ్చి ఉద్యోగులు, నగరంలో పర్యటించి ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టి సారించకపోతే త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీకి కనీసం ఓట్లు అడిగే అవకాశం అయినా కల్పించినవారౌతారన్న భావనను ఆ పార్టీ అభిమానులు మేయర్, డిప్యూటి మేయర్‌ను హితవు పలుకుతున్నారు.

జెసి వర్సెస్ పోలీస్ వార్..

అనంతపురం జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి

- తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌పై జెసి ప్రభాకర్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు
- జిల్లా ఎస్పీ, డిఐజి సీరియస్
- జిల్లా ఎస్పీని కలిసేందుకు వచ్చిన జెసి ప్రభాకర్‌రెడ్డి
- అపాయింట్‌మెంట్ ఇవ్వని జిల్లా ఎస్పీ

అనంతపురం, అక్టోబర్ 23 ప్రభాతవార్త బ్యూరో

ఈ నెల 21వ తేదిన పోలీసలుల అమరవీరుల దినోత్సవ పురస్కారాల సందర్భంగా టిడిపి నేత, తాడిపత్రి మున్సిప్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ఐపిఎస్ అధికారి అయిన తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్ చౌదరిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వివాదాన్ని రేపాయి. జెసి వర్సెస్ పోలీస్ అధికారుల వార్‌గా తయారైంది. తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌కు జిల్లా పోలీసు అధికారుల సంఘం, జిల్లా ఎస్పీ జగదీష్, అనంతపురం డిఐజి షిమోసి అండగా నిలిచారు. ఏఎస్‌పి రోహిత్‌కుమార్ చౌదరిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను జిల్లా ఎస్పీ, అనంతపురం రేంజ్ డిఐజి తీవ్రంగా ఖండించారు. జెసి ప్రభాకర్‌రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకునే విషయాన్ని పరిశీలిస్తున్నామని న్యాయ నిపుణులతో చర్చిస్తామని జిల్లా ఎస్పీ జగదీష్ ప్రకటించడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ నేపథ్యంలో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేకంగా గురువారం అనంతపురం ఎస్పీ జగదీష్‌ను కలిసేందుకు రావడం చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే ఈ నెల 21వ తేదిన జిల్లా పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో పోలీసు అధికారులు ఘనంగా జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసు అమరవీరుల దినోత్సవం రోజు తాడిపత్రి పట్టణంలో ఏఎస్‌పి రోహిత్‌కుమార్ చౌదరి విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి తాడిపత్రి ప్రాంతంలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పోలీసు అధికారులు తీసుకుంటున్న చర్యలను వివరించారు. పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవడం వల్లే అసాంఘీక కార్యకలాపాలు తగ్గాయని, శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని, రౌడీ మూఖల చర్యలను కఠినంగా అనచివేస్తామని ఏఎస్‌పి వివరించారు. ఈ నేపథ్యంలో అదే రోజు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి స్పందిస్తూ.. తాడిపత్రి ప్రాంతంలో శాంతి భద్రతలు అదుపులో ఉండేందుకు ఏఎస్‌పి రోహిత్‌కుమార్ చేసిందేమీ లేదని తదితర అనుచిత వ్యాఖ్యలను ఏఎస్‌పిపై చేశారు. ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌పై పత్రికల్లో రాయలేని విధంగా జెసి ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యానిస్తూ తీవ్రంగా విమర్శించారు. ఈ సంఘటన పోలీసు వర్గాల్లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశమైంది. ఈ సంఘటన జరిగిన మరుసటి రోజు 22న అనంతపురంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం నాయకులు సాకే త్రిలోక్‌నాథ్, జాఫర్ తదితరులు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి జెసి ప్రభాకర్‌రెడ్డి బేషరతుగా ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసుల అమరవీరుల దినోత్సవం రోజు పోలీసులను కించ పరిచే విధంగా జెసి ప్రభాకర్‌రెడ్డి మిగతా 3లో...

ప్రముఖ శాంతి నారాయణకు అమృతలతా జీవన సాఫల్య పురస్కారాలు

అనంతపురం, అక్టోబర్ 23, (ప్రభాతవార్త బ్యూరో)

- అత్యుత్తమ పురస్కారాన్ని నవంబర్ 2న అందజేత

శాంతి నారాయణ (ఫైల్‌ఫోటో)

ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కవులు, కళాకారులకు 2024, 2025 సంవత్సరాలకు సంబంధించి అత్యుత్తమ పురస్కారాలైన అమృతలత జీవన సాఫల్య పురస్కారాలను నిర్వాహకులు ప్రకటించారు.

అనంతపురానికి చెందిన ప్రముఖ రచయిత డాక్టర్ శాంతి నారాయణకు ఈ పురస్కారం దక్కడం విశేషం. అమృతలతా జీవన సాఫల్య పురస్కారాలు 2024 సంవత్సరానికి గాను ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన ప్రముఖులు వసుంధర, డాక్టర్ శాంతి నారాయణ, జీ. వల్లీశ్వర్ లకు, 2025 సంవత్సరానికి గాను డాక్టర్ నలిమెల భాస్కర్, జి వెంకటకృష్ణ, డాక్టర్ పెద్దింటి అశోక్ కుమార్ లకు అమృతలత జీవన సాఫల్య పురస్కారాలను నిర్వాకులు అందజే ఉన్నారు. ఈ మేరకు అధికారికంగా ప్రకటించారు. అదేవిధంగా నృత్యము, మెడ్లి రంగాలకు సంబంధించి ఇందూరు అపురూప అవార్డులను 2024 సంబంధించి సూరారం శంకర, పంచెరెడ్డి లక్ష్మణ్, స్వయం ప్రకాష్, ఎన్ విజయ్ కిషన్ రెడ్డి, కుసుమలతారెడ్డి, 2025 సంవత్సరానికి గాను పి వసంత వివేక్, వి.నరసింహారెడ్డి, పి. సుజాత, సుమీల శర్మ , ఓం ప్రకాష్ లకు అవార్డులకు ఎంపికైనట్టు నిర్వాహకులు ప్రకటించారు. వీరికి కూడా అదే వేదిక పైన సత్కారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ రెండు రాష్ట్రాల తెలుగు కన్వీనర్ డాక్టర్ మృణాళిని, వి. ప్రతిమా తదితరులు హాజరు కాలున్నారు. తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ రోడ్, ఎన్. హెచ్. 63, మామిడిపల్లి లో శ్రీవారి అపురూప కల్యాణ మండపంలో నవంబర్ రెండో తేదీన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నెల్లట్ల రమాదేవి అధ్యక్షతన జరిగే ఈ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో డాక్టర్ అమృతాలతా తన ప్రసంగంలో అవార్డులు, జీవన సాఫల్య పురస్కారాల గురించి వివరించారు.. ఇందులో భాగంగా 2024 సంవత్సరానికి సంబంధించి అమృతాలత జీవన సాఫల్య పురస్కారం తనకు రావడం పట్ల ప్రముఖ కవి శాంతినారాయణ హర్షం వ్యక్తం చేశారు. నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆస్ట్రేలియాలో మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి తనయుడు

అనంతపురం, అక్టోబర్ 23 ప్రభాతవార్త బ్యూరో

మంత్రి నారాలోకేష్‌కు జ్ఞాపికను అందజేస్తున్న దగ్గుపాటి తనయుడు దగ్గుపాటి మణిహాస్

ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న ఏపీ ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తనయుడు దగ్గుపాటి మణిహాస్ కలిశారు. మంత్రి నారా లోకేష్ తన పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ యూనివర్సిటీకి వెళ్లగా యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్‌లో మణిహాస్ కెమికల్ ఇంజనీర్‌గా మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు దగ్గుపాటి మణిహాస్ ఘన స్వాగతం పలికారు. ఎలా చదువుతున్నావ్ ఎలా ఉన్నావ్ అంటూ మణిహాస్‌ను నారా లోకేష్ ఆప్యాయంగా పలుకరించారు. ఇక్కడ వాతావరణంకి అలవాటు పడ్డావా చదువు ఎలా సాగుతతోందంటూ ఆరా తీశారు. బాగా చదివి మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని మంత్రి నారాలోకేష్ మణిహాస్‌కు సూచించారు. ఆ తర్వాత మెల్‌బోర్న్ యూనివర్సిటీ వీసీ మైఖేల్ వెస్లీ, సీనియర్ అధ్యాపకులతో లోకేష్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్య అభివృద్ధి, ఆవిష్కరణలకు కొత్త మార్గాలను సృష్టించడానికి ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ఎల్ఓటి, క్వాంటం రీసెర్చ్‌ల గురించి చర్చించారు. ఈ సందర్భంగా మణిహాస్ మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్‌ను ఆస్ట్రేలియాలో కలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆయన రాష్ట్ర అభివృద్ధి కోసం పడుతున్న తపన గురించి ఇక్కడ తెలుగు వారే కాకుండా ఆస్ట్రేలియాలో ప్రముఖులు కూడా చర్చించుకుంటున్నారని మణిహాస్ పేర్కొన్నారు.

సెక్టోరియల్స్ నియామకాల అక్రమాలు బయటపడేనా..?

- దరఖాస్తు చెయ్యని పోస్టుకు ఎంపికైన టీచర్ రామచంద్ర
- నాలుగు పోస్టులకు దరఖాస్తు చేసిన టీచర్ నరసింహారెడ్డి
- ఆప్షన్ అడగకుండా ఏఎస్ఓగా ఎంపిక చేయడంతో అసంతృప్తి
- తనకు ఆ పోస్టు వద్దని లెటర్ రాసిచ్చిన వైనం
- నియామకాలపై కలెక్టర్‌కు దళిత, గిరిజన సంఘాలు ఫిర్యాదు
- త్రీమ్యాన్ కమిటీ తో విచారణకు ఆదేశించిన కలెక్టర్
- కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో విచారణ చేపట్టిన త్రీమ్యాన్ కమిటీ

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 23 ప్రభాతవార్త

పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చేపట్టాల్సిన సమగ్రశిక్ష సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్ పోస్టుల భర్తీలో అక్రమాలు జరిగాయని దళిత,గిరిజన సంఘాలు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశాయి. జిల్లా కలెక్టర్ త్రీమ్యాన్ కమిటీతో విచారణకు ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. త్రీమ్యాన్ కమిటీ గురువారం విచారణ చేపట్టింది. అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు కార్యాలయంలో సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్ (ఏఎంఓ, అసిస్టెంట్ ఏఎంఓ (కన్నడ), అసిస్టెంట్ సిఎంఓ, అసిస్టెంట్ ఐఈడి, అసిస్టెంట్ అలేస్కో, ఏఎస్ఓ పోస్టులకు జూలై 23 న ఏపీసీ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. అదే నెల 30 వరకు దరఖాస్తులకు గడువు ఇచ్చారు. మొత్తం 172 దరఖాస్తులు వచ్చాయి. వీటిని కమిటీ ల ద్వారా కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో పరిశీలన చేయించడం జరిగింది. అందులో 47 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఎంపిక చేయడం జరిగింది. ఆగస్టు 11, 12 తేదీల్లో అసిస్టెంట్ కలెక్టర్,డీఈఓ, డైట్ ప్రిన్సిపాల్, ఏపీసీ కలిసి ఇంటర్వ్యూలు నిర్వహించారు. అయితే ఏ అభ్యర్థికి ఎన్ని మార్కులు వచ్చాయో అని ప్రకటించకుండానే ఐదు పోస్టులకు గత నెల 29న ఎంపిక జాబితాను జిల్లా యంత్రాంగం జిల్లా విద్యాశాఖ అధికారికి పంపించి ఉత్తర్వులు జారీ చేయించారు. దీంతో ఐదుగురులు ఒక్కరు తప్ప మిగిలిన నలుగురు జాయిన్ అయ్యారు.

దరఖాస్తు చెయ్యని పోస్టుకు టీచర్ రామచంద్ర ఎంపిక:

బ్రహ్మసముద్రం మండలం రాయలప్ప దొడ్డి ఎంపీపీఎస్ లో ఎస్ఏ పిఎస్ గా పనిచేస్తున్న టీచర్ కె. రామచంద్ర అసిస్టెంట్ సీఎంఓ, ఏఎంఓ, ఏఎస్ఓ మూడు పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఆయన్ను అసిస్టెంట్ అలేస్కో గా ఎంపిక చేయడం జరిగింది.

మెరిట్ లేదు...మార్కులు లేవు:

సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టుల కోసం ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థిలకు సంబంధించిన వెయిటేజ్ మార్కులు, ఇంటర్వ్యూలు మార్కులు కలిపి మెరిట్ జాబితాను ప్రకటించాలి. అలాగే ఏ అభ్యర్థికి ఎన్ని మార్కులు వచ్చాయో అన్నది కూడా ప్రకటించాలి. పక్కన ఉన్న శ్రీ సత్యసాయి జిల్లా సమగ్రశిక్షలో మెరిట్ జాబితా, మార్కుల జాబితా ప్రకటించారు. కానీ అనంతపురం జిల్లాలో ప్రకటించకుండానే ఎంపిక జాబితాను విడుదల చేయడం పలు విమర్శలకు దారితీస్తుంది.

ఏఎస్ఓ పోస్టుకు నిరాకరణ:

బొమ్మనహాళ్ మండలం దేవగిరి జడ్పిహెచ్ఎస్ టీచర్ నరసింహారెడ్డి ఏఎస్ఓ తో పాటు మరో మూడు పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. చేసుకున్న కానీ ఆయన మెరిట్ జాబితా, మార్కులు జాబితా ప్రకటించలేదని, తనను ఆప్షన్ అడగకుండానే ఏఎస్ఓ పోస్టుకు ఎంపిక చేయడంతో నిరాశకు గురయ్యారు. దీంతో ఆయన తనకు ఏఎస్ఓ పోస్టు వద్దు అని ఏపీసీకి రాతపూర్వకంగా రాసి ఇవ్వడం జరిగింది.

కోర్టును ఆశ్రయించిన అభ్యర్థులు :

సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్స్ పోస్టుల నియామకాల్లో జీవో నెంబర్ 2 ను అమలు చేయాలని కోరుతూ ఒక అభ్యర్థి కోర్టును ఆశ్రయించడం జరిగింది. అదేవిధంగా అధికారులు అసిస్టెంట్ ఏఎమ్ఓ (కన్నడ) పోస్ట్ కు కన్నడ ఉండాలని నోటిఫికేషన్ లో గాని, దరఖాస్తుల పరిశీలనలో గాని,ఇంటర్వ్యూలో గాని చెప్పలేదని, అంతేకాకుండా ఎస్పిడి ఉత్తర్వుల్లో కూడా కన్నడ ఉండాలనే నిబంధన లేదని, కేవలం అధికారులు కన్నడ ఉండాలని సొంత నిబంధన పెట్టడం వలన తనకు అన్యాయం జరిగిందని బాధిత టీచర్ క్రిష్టప్ప కోర్టును ఆశ్రయించడం జరిగింది.

అక్రమాలపై కలెక్టర్ కు ఫిర్యాదు :

సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్ నియామకాలలో అక్రమాలు జరిగాయని దళిత ,గిరిజన సంఘాల నాయకులు ఈనెల 6న పిజిఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందించి త్రీ మ్యాన్ కమిటీ తో విచారణకు ఆదేశిస్తూ ఈనెల 19న ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ చైర్మన్ అసిస్టెంట్ కలెక్టర్ , కమిటీ సభ్యులుగా సోషల్ వెల్ఫేర్ డిడి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి లను నియమించారు. దీంతో త్రీ మ్యాన్ కమిటీ గురువారం కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో విచారణ చేపట్టారు. ఈ విచారణ శుక్రవారం కూడా కొనసాగనుంది. అయితే ఈ విచారణలో అక్రమాలు వెలుగులోకి వస్తాయా? లేదా? అని బాధిత అభ్యర్థులతో పాటు దళిత,గిరిజన సంఘాల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

కళ్లు తెరవని కామాంధులు..!

- బొమ్మను చేసి ఆడుకొని.. అమ్మను చేసి దాక్కొని..
- బాలికకు జన్మనిచ్చిన మైనరు బాలిక
- భయంతో బయటపడిన నిజం

యాడికి(తాడిపత్రి), అక్టోబరు 23, ప్రభాతవార్త

సంఘటన జరిగిన తీరును పోలీసులకు వివరిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడినవారికి కోర్టులు కఠినంగా శిక్షలు విధిస్తున్నా ఇంకా కొందరు కామాంధులు కళ్లు తెరవడం లేదు. బాలికలపై కామపిశాచుల లైంగిక దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. యాడికి మండలంలోని ఓ దళిత మైనరు బాలికపై లైంగికదాడి జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ మైనరు బాలిక బుధవారం అర్ధరాత్రి ఓ పాపకు జన్మనివ్వడంతో అధికార యంత్రాంగం నివ్వెరపోయింది. తండ్రి స్వగ్రామం మద్దికెర కాగా తల్లి స్వగ్రామం యాడికి మండలంలోని ప్రస్తుత నివాస గ్రామం. చాలా కాలంగా ఇక్కడే స్థిరపడిన తల్లిదండ్రులు కూలీనాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా ఇంటర్ మొదటి సంవత్సరంతో చదువు ఆపేసిన ఆ బాలిక కూడా కూలి పనులకు వెళ్లేది. గతంలో ఆ బాలిక మద్దికెరకు బంధువుల పెళ్లికని వెళ్లగా అక్కడ పరిచయమైన పత్తికొండకు చెందిన ఓ వ్యక్తి ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు సమాచారం. ఈ క్రమంలో..నెలసరి రావడం లేదని సదరు బాలిక ఈ నెల 19న ఆదివారం రాయలచెరువులోని ఓ ఆర్ఎంపీ వైద్యురాలి వద్దకు వైద్యపరీక్ష నిమిత్తం వెళ్లినట్లు, ఆమె వైద్య పరీక్షలు చేసి గర్భవతిగా నిర్ధారించి ఆ బాలిక తల్లికి చెప్పినట్లు తెలిసింది. గర్భ విచ్ఛిత్తికి మాత్రలు అడిగితే ఆ వైద్యురాలు నిరాకరించినట్లు, అదే గ్రామంలోని మరో ఆర్ఎంపీ వైద్యురాలి వద్దకు వెళ్లి ఒత్తిడి చేసి గర్భ విచ్ఛిత్తికి మాత్రలు తీసుకొని వాడినట్లు సమాచారం. ఫలితంగా రక్తస్రావం కావడంతో తిరిగి ప్రభుత్వ వైద్య సిబ్బందిని ఆశ్రయించినట్లు, వారు కొన్ని పరీక్షలు చేసి స్థానిక వైద్యులు బంద్ పాటిస్తున్నందున ఎక్కడికైనా వైద్య నిపుణుల వద్దకు వెళ్లాలని సిబ్బంది సూచించారు. గుత్తిలో ప్రసూతి కాన్పులు చేసే ఓ ప్రయివేటు వైద్యురాలి వద్దకు వెళ్లగా పరీక్షించి ప్రభుత్వ ఆసుపత్రికి వెంటనే వెళ్లాలని సూచించింది. దీంతో వారు అనంతపురం జీజీహెచ్‌కు వెళ్లడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అర్ధరాత్రి ఆ బాలిక మరో చిన్నారికి జన్మనివ్వడంతో ఐసీడీఎస్, వైద్య విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, పోలీసులు హుటాహుటిన జీజీహెచ్‌కు చేరుకున్నారు. పత్తికొండకు చెందిన వ్యక్తి ఈ బాలిక మద్దికెరకు వెళ్లినప్పుడల్లా లైంగికదాడికి పాల్పడేవాడని, ఆ కారణంగానే ఆ బాలిక గర్భిణి అయి ఓ చిన్నారికి జన్మనిచ్చేంత వరకు పరిస్థితి వచ్చిందని అధికారుల ప్రాథమిక విచారణలో తేలినట్లు సమచారం. యాడికి పోలీసులు కేసు నమోదు చేసుకొని మద్దికెర పోలీసులకు బదిలీ చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

మొన్న కంచిసముద్రం...నిన్న లేపాక్షి

కంచిసముద్రం సమీపంలో నేలకొరిగిన చింత చెట్లు (ఫైల్‌ఫోటో)

విభూతిపల్లి చింతతోపు

- రేపు విభూతిపల్లి
- నేలకొరుగుతున్న చింత తోపులు
- అటవీశాఖ అధికారుల అవినీతికి పరాకాష్ట ఈ చింత తోపులు నరికివేత

లేపాక్షి, అక్టోబర్ 23 ప్రభాతవార్త

మండలంలో గత ఏప్రిల్ మాసం నుండి నాలుగు చింత తోపులు నేలకొరిగాయి. ఈ విషయం అటవీశాఖ అధికారులకు తెలిపినా, తెలిసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదంటే అటవీశాఖ అధికారులు ఏ స్థాయిలో అవినీతికి పాల్పడ్డారో అని పలు విమర్శలు వెల్లి వెత్తుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో కంచిసముద్రం గ్రామానికి ఆనుకుని ఉన్న ఓ చింత తోపు నేలకొరిగింది. సంబంధిత రైతు ఎవరి నుండి అనుమతులు తీసుకోలేదని తెలుస్తోంది. అయితే ఈ విషయం అటవీశాఖ అధికారులకు స్పష్టంగా తెలిసింది. ఆయన చింతచెట్లు కొట్టే సమయంలో అటవీశాఖ అధికారులు ఆ పక్కకి కూడా చూడకపోవడం విడ్డూరం. చింత తోపు కొట్టిన మాట వాస్తవం కాదా అని అటవీశాఖ అధికారులకు ఎవరైనా ప్రశ్నిస్తే మాకు తెలియదనే వారి నుండి సమాధానం వస్తుంది. గత వారంలో మండల కేంద్రానికి సమీపంలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న చింతచెట్లను ఓ రియల్టర్ పట్టపగలే చింత తోపును నరికివేసిన ఆ ప్రాంతానికి అటవీశాఖ అధికారులు వచ్చిన పాపాన పోలేదని సంబంధిత రియల్ ఎస్టేట్ వ్యాపారి పేర్కొనడం గమనార్హం. ఈ విషయాన్ని జిల్లా అటవీశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లినా స్పందించలేదన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. చింతఫలాన్ని ఇస్తున్న 20 చింతచెట్లు కొట్టి వేయడాన్ని గమనించిన పలువురు వృక్ష ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేయడం తప్ప ఓరిగిందేమీ లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా మండలంలోని విభూతిపల్లిలో నేడో రేపో 43 చింతచెట్లు కొట్టే

జుంజప్ప స్వామి జాతరకు హాజరవ్వాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

కళ్యాణదుర్గం రూరల్ అక్టోబర్ 23 ప్రభాతవార్త

జుంజప్ప జాతరకు ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్నదృశ్యం

కళ్యాణదుర్గం రూరల్ పరిధిలోని కొత్తూరు గ్రామంలో ఈ నెల 27న జరగనున్న జుంజప్ప స్వామి జాతర రావాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును నాయకులు, గ్రామస్థులు గురువారం ఆహ్వానించారు అలాగే జాతర సందర్భంగా మోరెపల్లి గ్రామంలో అదే రోజు సాయంత్రం ఆణిముత్యాలు అనే నాటక ప్రదర్శనకు రావాలని అంతరించిపోతున్న నాటక రంగాన్ని ఆదరించే విధంగా సహాయ సహకారం అందించాలన్నారు. నిరాశ్రయులకు చేయూఅలాగే నియోజకవర్గ పరిధిలోని కుందుర్పి మండలం ఎనుముల దొడ్డి గ్రామానికి చెందిన ఆశ రాణి అనే ఆమె కుటుంబానికి ఆసరాగా ఎమ్మెల్యే సురేంద్రబాబు నిలిచారు గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు వారు నివసిస్తున్న పక్క గృహం పైకప్పు కూలిపోయిందని తమను ఆదుకోవాలని ఆమె ఎమ్మెల్యేను కోరగా కచ్చితంగా ఇంటి పైకప్పుకు రేకులు వేయించి ప్రస్తుతం నివసించే విధంగా చర్యలు తీసుకోవాలని అనంతరం వారికి పక్కా గృహం మంజూరుకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు నిరుపేద కుటుంబానికి అండగా ఎమ్మెల్యే నిలవడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.

నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబంకు చేయుత

దివ్యాంగుడు ఉమాపతి కి నిత్యావసర సరుకులు స్టాండ్ పంపిణీ

గుమ్మఘట్ట అక్టోబర్ 23, ప్రభాతవార్త

స్టాండ్, నిత్యావసర సరుకుల అందజేస్తున్న సేవకులు

మండల పరిధిలో కోనాపురం గ్రామంలో దేవుని కృపలో నిస్సహాయ ఉన్న సహోదరుడికి చేయూత ఇవ్వడం జరిగింది వివరాలు .... ఇలా బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి గ్రామ నివాసి అయిన ఉమాపతి కి, దివ్యాంగుడు నెల రోజులు క్రిందట కింద పడటం వలన పూర్తిగా నడవకుండ ఇబ్బందుల్లో ఉన్నాడు. అనంతపురము హాస్పిటల్‌లో శస్త్రచికిత్స చేయించుకొని చాలా ఖర్చులు పెట్టు కొన్నారు, ఇతనికి ముగ్గురు కూతుర్లు కుమారుడు ఉన్నారు అందరు చదువుతున్నారు ఎన్నో అవస్థలలో కష్ట పడి చదువుతున్నారు, ఇలా ఎన్నో రకాలుగా ఆర్థికముగా ఇబ్బంది పడుతున్నాడు ప్రస్తుతం కోనాపురం గ్రామంలో బెడ్ రెస్ట్ లో ఉన్నాడు అయితే నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము అవసరత లో,ఉన్నవారికి సహాయ ము, చేయుము అని పరిశుద్ధ గ్రంధము నందు యేసు క్రీస్తు ప్రభువు దేవుడు బోధించాడని ఆ మార్గంలోనే ఇలాంటి మంచి పనులు చేయడానికి దేవుని దయలో మాకు కలిగిన దానిలో జీసస్ గ్రేస్ సహాయ పరిచర్య ద్వారా ఇతనికి నడవడానికి స్టాండ్ నిత్యవసర సరుకులు కొంత ఆర్థిక సహాయం ఇవ్వడంజరిగింది ఇలాంటిపనుల్లో భాగస్వాములైనందుకు చాలా సంతోషమని తెలిపారు మరియు ఇంకా ఎవరైనా చేయూత ఇవ్వాలని ఆశ కలిగిన వారు ఈ కుటుంబమునకు సహకారము అందించుదురని మనవి, ఈ కార్యక్రమములో జీసస్ గ్రేస్ సహాయ బృందం అనంతపురం జిల్లా, గోనబావి జాన్ పాల్ ,ఇసాక్ ,చందు దేవిడ్ పాల్ ,జోసెఫ్ ,జాన్సన్ అబ్రహం మత్తయి మైలరి మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భైరవానితిప్ప ప్రాజెక్టు గంగహారతి పూజకు తరలిరండి కన్వీనర్ శ్రీరాములు

బ్రహ్మ సముద్రం అక్టోబర్ 23 ప్రభాతవార్త

మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు

మండలపరిధిలోని భైరవానితిప్ప ప్రాజెక్టుకు కర్ణాటకలో వర్షం అధికంగా కురవడం వలన నీరు వచ్చి చేరినందున శుక్రవారం శుక్రవారంకళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ప్రభుత్వ చీఫ్ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు బిటిపి ప్రాజెక్టు దగ్గర జలహారతి పూజ కార్యక్రమం నిర్వహించనున్నారు. కావున బ్రహ్మసముద్రం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరు హాజరయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగాకోరడం జరిగింది.

అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సిహెచ్ఓ రాణి ఎస్తేర్

బ్రహ్మ సముద్రం అక్టోబర్ 23 ప్రభాతవార్త

రికార్డులు తనిఖీ చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని తీటకల్లు గ్రామ సచివాలయంలోని అంగన్వాడి సెంటర్ ను ప్రాథమికోన్నత పాఠశాలను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేరు శుక్రవారం సందర్శించారు. ఈ శుక్రవారంసందర్భంగా అంగన్వాడి సెంటర్ లోనిరికార్డులను తనిఖీ చేసి చిన్నారులకు ఇవ్వవలసిన రేషన్, గర్భవతులకు ఇవ్వాల్సిన గుడ్లు పాలు తదితర స్టాకు పరిశీలించారు. అదేవిధంగా ఏఎన్ఎం రికార్డులను, ఆశా వర్కర్ పుస్తకాలను కూడా తనిఖీ చేశారు. ఆ తర్వాత ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి పిల్లలకు చేతుల శుభ్రత ఎలా చేయాలో ప్రదర్శించి చూపారు. గ్రామంలో పర్యటించి గర్భవతులను చూసి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వన చంద్ర, ఏఎన్ఎం వన్నూరమ్మ, అంగన్వాడీ కార్యకర్త నళిని ఆశా వర్కర్ గంగమ్మ పాల్గొన్నారు.

ఇంచార్జ్ రారు పర్మినెంట్ లేరు.

కుప్పలు తెప్పలుగా విద్యుత్ సమస్యలు

ఎవరికి చెప్పుకోవాలోదిక్కుతోచని స్థితిలో రైతులు

శెట్టూరు,అక్టోబర్ 23 ప్రభాతవార్త

విద్యుత్ సబ్ స్టేషన్

గత్త నాలుగు నెలలుగా విద్యుత్ శాశ్వత ఏఈ లేకపోవటంతో మండలంలోని రైతులు అయోమయ స్థితిలో ఉన్నారు.తాత్కాలిక విద్యుత్ ఏఈగా బ్రహ్మసముద్రం మండలం ఏఈ భరత్ యాదవ్ ను ప్రభుత్వం నియమించగా సకాలానికి ఏఈ అందుబాటులో లేకపోవడంతో విద్యుత్ ప్రధాన సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉంటున్నాయని మండలంలోని ప్రజలు రైతులు వాపోయారు.శాశ్వత విద్యుత్ ఏఈమండలంలో రైతులకు ప్రజలకు అందుబాటులో ఉంటే కొంతవరకు విద్యుత్ సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటుందని "వార్త"విలేఖరి తో రైతులు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున ఎప్పుడు ఏ సమస్య మొదలౌతుందో నన్నఆందోళన లో రైతులు మగ్గిపోతున్నారు.కావున ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే శాశ్వత విద్యుత్ ఏఈని నియమించేలా చర్యలు చేపట్టాలని రైతులు ప్రజలు కోరారు.

మాజీ సీఎంను కలిసిన కన్వీనర్ రాము

హిందూపురం అక్టోబర్ 23 ప్రభాతవార్త

పుష్పగుచ్ఛం అందిస్తున్న రాము దంపతులు

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం విజయవాడ తాడేపల్లి లో హిందూపురం రూరల్ వైఎస్ఆర్ సీపీ కన్వీనర్ రాము, ఆయన సతీమణి సంతెబిదనూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ లలితమ్మ మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ సీఎంకు పుష్పగుచ్ఛం అందించి రాబోయే కాలంలో కాబోయే సీఎం మీరేనంటూ ఆకాంక్షించారు. సర్పంచ్ లలిత, ఆమె భర్త రాముకు వైయస్ జగన్ ఆప్యాయంగా పలకరించి హిందూపురం నియోజక వర్గం రాజకీయ పరిస్థితుల గూర్చి అడిగి తెలుసుకుంటూ వైసీపీ సమన్వయకర్త దీపికకు పార్టీ పట్ల సహాయ సహకారాలు అందించాలని సూచించారు. గత వైసిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు గూర్చి ప్రజలకు అవగాహన కల్పించి పార్టీని బలోపేతం చేయాలని వైయస్ జగన్ వారికి సూచించారు. దాదాపు మూడు సంవత్సరాల పాటు కష్టాలు ఉంటాయని ఆ తర్వాత మంచి కాలం వస్తుందని అంతవరకు సమన్వయంతో ముందుకెళ్తూ ప్రజలకు అండగా నిలవాలని తెలిపారు. మీ యొక్క ధైర్య సాహసాలు, మీకున్న రాష్ట్ర అభివృద్ధి చేయాలన్న సంకల్పం తమకు ఎంతగానో నచ్చిందని మీ సూచన సలహాలు మేరకు పార్టీని బలోపేతం చేస్తామని రాము పేర్కొనడంతో వైఎస్ జగన్ చిరునవ్వుతో అభినందించారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

పరిగి, అక్టోబర్ 23 (ప్రభాత వార్త)

ఇటీవల మండలకేంద్రం లో నిర్వహించిన స్కూల్ పెడరేషన్ ఆటల పోటీలలో ధనాపురం ఉన్నత పాఠశాలకు చెందిన అక్షర రెడ్డి మెరుగైన ప్రదర్శన కనబరిచి నియోజక వర్గ స్థాయిలో సత్తా చాటడంతో ఈ నెల 27,28 తేదీలలో పక్షిమ గోదావరి జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి వాలి బాల్ పోటీలలో రాష్ట్ర జట్టు తరుపున పాల్గొంటుంది ఈ సందర్భంగా పాఠశాల ప్రాధన ఉపాధ్యాయురాలు జ్యోతిర్మయి మాట్లాడుతూ పాఠశాల లోని విద్యార్థులు ఆటల పోటీలలో మెరుగైన ప్రదర్శన కనబరిచి ఉన్నత స్థానానికి చేరు కోవాలని ఆమె కొనియాడారు వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు పాఠశాల సిబ్బంది ,విద్యార్థులు తల్లి తండ్రులు అభినందించారుపోటో టైటిల్: రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైన విద్యార్థిని తో ఉపాధ్యాయులు

ఎద్దులబండి బోల్తా పడి వృద్ధుడు మృతి

పరిగి, అక్టోబర్ 23 (ప్రభాత వార్త)

మండల పరిధిలోని గొరవన హల్లి గ్రామానికి చెందిన నారాయణప్ప(69) శుక్రవారంరాత్రి ఎద్దులబండి బోల్తాపడి మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది జమేదార్ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు మృతుడు గ్రామ సమీపంలోని తన పొలం వద్దకు వెళ్లి పశువుల మేతను తీసుకుని వస్తున్న సమయంలో మార్గ మధ్యలో ఎద్దుల బండి అదుపుతప్పి బోల్తా పడడంతో తీవ్ర గాయాలతో పడడంతో వెంటనే స్థానికులు గమనించి హుటా హుటిన హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే వైద్యులు పరిశీలించి మృతిచెందినట్టు గుర్తించారు గురువారం కుమారుడు సోముశేఖర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు జమేదార్ తెలిపారు

వడ్ర వన్నూరు గ్రామంలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం..

గ్రామంలో పాడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన..

పశుగ్రాస సాగు ప్రాముఖ్యతపై రైతులకు విశ్లేషణ

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ జి వెంకటేష్

రాయదుర్గం రూరల్ అక్టోబర్ 23 ప్రభాతవార్త:

రాయదుర్గం మండల పరిధిలోని వడ్రవన్నూరు గ్రామంలో గురువారం రైతులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం పశు వైద్యులు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి గ్రామ సర్పంచ్ అశోక్ ఎంపీటీసీ అరుణ్ కుమార్ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులు పాడి పరిశ్రమపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం పశుసంవర్ధక శాఖ

సమావేశానికి హాజరైన గ్రామ పాడి రైతులు

సంచాలకులు డాక్టర్ వెంకటేష్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఏడాదికో దూడ కార్యక్రమం అమలుపై దృష్టి సాధించాలని, అలాగే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పశుగ్రాస సాగు ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. అక్కడి సిబ్బందితో పశుసంవర్ధక కార్యకలాపాలకు పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో 52 మంది రైతులు పాల్గొనడం జరిగింది. ఇందులో 32 పశువులకు చూడి పరీక్షలు చేసి, 14 పశువులు కట్టని పశువులను గుర్తించి సూది మందులు వేయించారు. ఎనిమిది పశువులకు ఎండో మెటరైటిస్ తో బాధపడుతున్న పశువులకు చికిత్సలు చేసి వాటికి కావాల్సిన మినరల్ మిక్చర్ ప్యాకెట్లు విటమిన్ ఇంజక్షన్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే 12 పశువులకు లింగ నిర్ధారిత వీర్యం ఎద సూదులు ఉచితముగా వేసినట్లు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్, డిఎల్డిఏ డాక్టర్ ప్రకాష్, డిఎల్డిఏ అనంతపురం డాక్టర్ శిరీష, డాక్టర్ శ్రీ హర్ష, ఏరియా కోఆర్డినేటర్ మాధవి పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు భైరవానితిప్ప ప్రాజెక్టుకు విప్ కాలవ రాక

గుమ్మఘట్ట అక్టోబర్ 23 ప్రభాతవార్త

క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న

భైరవానితిప్ప ప్రాజెక్ట్ ను నేడు గంగ పూజ నిర్వహించడానికి ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మరియు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు హాజరవుతున్నారు మండల నాయకులు తాజా మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు వార్డు మెంబెర్లు, అనుబంధ కమిటీ సభ్యులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనాలని గుమ్మఘట్ట మండలం క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న పిలుపునిచ్చారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించిన జర్నలిస్టులు

కళ్యాణదుర్గం రూరల్ అక్టోబరు 23 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని ఐదు మండలాల ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల న్యాయమైన కోర్కెల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు భరోసా ఇచ్చారు. గురువారం ప్రజావేదికలో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో కాసేపు ముచ్చటించారు. సుదీర్ఘకాలంగా జర్నలిస్టులు పక్కా ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలని కోరుతున్న కోర్కెను రాబోవు రోజుల్లో పరిష్కారం చేస్తారని భరోసా ఇచ్చారు ఇందుకోసం స్థల సేకరణకు అన్వేషిస్తున్నామని ఆర్డిఓ, తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ లతో సమన్వయం చేసుకొని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడానికి ప్రణాళిక రూపొందించామని అన్నారు. పట్టణంలో జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థల సేకరణ చేశామని, పక్కా భవన నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు. జర్నలిస్టులు నిస్వార్థంగా పనిచేస్తూ సమాజానికి హితోదికంగా తోడ్పాటు అందిస్తున్నారని ఇది నాకు తెలుసు అన్నారు. జర్నలిస్టు తన ఆరోగ్యం చూసుకుంటూ , కుటుంబ భద్రత కోసం చొరవ చూపించాలని సలహా ఇచ్చారు. తమ సమస్య లను విని పరిష్కారం దిశగా కృషి చేస్తానని భరోసా ఇవ్వడంతో ఎమ్మెల్యేకు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నిశ్చితార్థంకు హాజరైన మంత్రి పయ్యావులకేశవ్

బెలుగుప్ప, అక్టోబర్ 23 ప్రభాతవార్త

నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

బెలుగుప్ప మండల కేంద్రంలో తెలుగుదేశం కార్యదర్శి మల్లికార్జున కుమారుడి వివాహ నిశ్చితార్థం వాసవి కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హాజరైన నూతన వధువరులను ఆశీర్వదించారు. జిల్లా కార్యదర్శి మల్లికార్జున శాలువాతో మంత్రిని ఘనంగా సన్మానించారు. అనంతరం బంతిలో కూర్చుని భోజనం చేశారు. నిశ్చితార్థంకు హాజరైన మండల నాయకులను, అధికారులను ఆప్యాయంగా మంత్రి పలకరించారు.

లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

- నేడు బిటిపి నుంచి నీటిని విడుదల

సందర్భంగా తహశీల్దారు అనిల్‌కుమార్

బెలుగుప్ప, అక్టోబర్ 23 ప్రభాతవార్త

లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుక్రవారం బిటిపి నుంచి నీటిని విడుదల సందర్భంగా తహశీల్దారు అనిల్‌కుమార్ ప్రజలకు సూచించారు. గురువారం బెలుగుప్ప మండల తహశీల్దారు కార్యాలయంలో అనిల్‌కుమార్ పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ.. బిటిపి ప్రాజెక్టు నుంచి శుక్రవారం నీటిని విడుదల చేస్తామని, లోతట్టు గ్రామాలు శ్రీరంగపురం, గుండ్లపల్లి, రమణేపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో నివశించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామాలలో రెవెన్యూ అధికారులు దండోరా వేయించాలని తెలిపారు. ప్రజలు కూడా జాగ్రత్త వహించాలని తెలిపారు.

చదువే జీవితం చదువు కుందాం

- గోరంట్ల స్థానిక జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉర్దూ ఉత్సవాలు - పాల్గొన్న రూట స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ ఫైరోజ్.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు.

గోరంట్ల అక్టోబర్ 23 ప్రభాతవార్త

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

గత రెండు రోజుల నుంచి జరుగుతున్న ఉర్దూ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా జిల్లా ఉర్దూ అకాడమిక్ మనిటర్ ఆఫీసర్ అయిన శ్రీ అబ్దుల్ మాలిక్ గారు ముఖ్యఅతిథిగా హాజరై చదువు ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరిహించవచ్చని. విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగిస్తూ చదువు లేకపోతే జీవితం శూన్యమని చదివే జీవితమని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో రూట స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ అయినా ఫైరోజ్ అహ్మద్ గా గారి అధ్యక్షతన ఈ కార్యక్రమం ఇందులో ఉర్దూ భాషా ప్రాముఖ్యత మరియు మహమ్మద్ ప్రవక్త యొక్క గొప్పతనం మహమ్మద్ ప్రవక్త యొక్క గొప్పతనాన్ని పిల్లలతో సెమినార్ కండక్ట్ చేయడం జరిగింది. ఎస్సే రైటింగ్ మరియు, క్విజ్ క్విజ్ మరియు పోటీలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఉర్దూ హై స్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ బహుమతులను ఎమ్మెస్ ట్రేడర్స్ అధినేత అయినటువంటి మహబూబ్ బాషా గారి తరపున బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఎంసి కమిటీ చైర్మన్ అయినా అయిషా గారు, మైనారిటీ నాయకులైనటువంటి అజమతుల్లా, షఫీ ఉల్లా మోలానా గారు, టీచర్లైనటువంటి ప్రతిభా భారతి గారు, మ సివుల్లా గారు, ఆరిఫ్ అలీ, యాకుబ్,సుగుణమ్మ రుబీనా, మరియు పిడి రవీంద్ర నాయక్ సుగుణమ్మ, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం అయినటువంటి నజరుల్లా గారు, పుర ప్రముఖులు పాల్గొనడం జరిగింది పాల్గొనడం జరిగింది

భూ ఆక్రమణదారుడికి నోటీసులు జారీ

గుంతకల్లు, అక్టోబర్ 23 ప్రభాతవార్త

భూమిని ఆక్రమించిన వ్యక్తితో మాట్లాడుతున్న మున్సిపల్ అధికారులు

పట్టణ శివారులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద ప్రభుత్వ భూమిని ఆక్రమించిన మహమ్మద్ హుస్సేన్‌కు నోటీసులు జారీ చేసినట్లు మున్సిపల్ కమీషనర్ నయీమ్ అహ్మద్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఆక్రమణలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నోటీసులు అందజేయడం జరిగిందన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద హుస్సేన్‌కు ఉన్న ఎకరం 50 సెంట్లతో పాటు, పక్కనే ఉన్న మరో ఎకరం 50 సెంట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించి మామిడి తోట సాగు చేసినట్లు అధికారులు చెప్పారు. భూమిని వెంటనే ఖాళీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

ఇకపై ఏ ఎన్నికలైనా బ్యాలెట్ పేపర్లతోనే నిర్వహించాలి..!

-ఎన్నికల కమీషన్‌ను కోరిన వివిధ రాజకీయ పార్టీలు

-ఓటర్ల జాబితా ఆధార్‌ను అనుసంధానించాలని డిమాండ్

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న ఈఆర్‌వో, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.తిప్పేనాయక్

ఉరవకొండ, అక్టోబర్ 23 ప్రభాతవార్త

ఇకపై ఏ ఎన్నికలు జరిగినా ఈవీఎంలకు బదులుగా పాత పద్ధతిలో బ్యాలెట్ పేపర్లతోనే నిర్వహించాలని సీపీఐ, సీపీఎం, వైఎస్సార్‌సీపీ, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు ఎం.బి.చెన్నరాయుడు, ఎన్.మధుసూదన్, ఎం.బసవరాజు, సోనియా శీనా కోరారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఉరవకొండ-149 అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరు జాబితాలో చేర్పులు-మార్పులు, సవరణలపై రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.తిప్పేనాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఓటరు జాబితాను ఆధార్‌తో అనుసంధానం చేయాలని సమావేశానికి హాజరైన అన్ని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో కోరాయి. బీఎల్‌వోలు అందరూ వారికి కేటాయించిన దరఖాస్తులను క్షుణ్ణంగా బీఎల్‌ఏల సమక్షంలో తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించి అర్హత మేరకు ఓటరుగా నమోదుకు సిఫార్సు చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.బసవరాజు కోరగా అందుకు అన్ని పార్టీలు మద్దతు పలికాయి. బీఎల్‌ఏల జాబితా అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ఇవ్వాలని, బీఎల్‌ఏలకు సంబంధిత బీఎల్‌వోల వాట్సాప్ గ్రూప్‌లో చేర్పాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరారు. టీడీపీ ప్రతినిధి పి.నిరంజన్‌గౌడ్ మాట్లాడుతూ పట్టణ ఓటర్ల జాబితాలో ఇంటి నంబర్లు తప్పుగా ఉన్నాయని ఇప్పటి వరకు 2004, 2009, 2019లో మూడు సార్లు ఇంటి నంబర్లు మారాయని అయితే ఓటర్ల జాబితాలో మాత్రం పాత ఇంటి నంబర్లే కొనసాగుతున్నాయన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు జరుగుతున్నాయని మండల తహశీల్దార్ కార్యాలయాల్లో ప్రజలకు తెలిసేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రతినిధి సోనియా శీనా కోరగా అన్ని పార్టీలు మద్దతు పలికాయి. ఈఆర్‌వో డి.తిప్పేనాయక్ మాట్లాడుతూ ఓటరు జాబితా నుండి ఎవరినైనా తొలగించాలంటే సంబంధిత పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఓటరు ద్వారానే ఫారమ్-7 ద్వారా దరఖాస్తు చేయించాలని అప్పుడే బీఎల్‌వోలు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు చేసిన తరువాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు మహబూబ్‌బాషా, నరేష్‌కుమార్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్, టీడీపీ, వైఎస్సార్‌సీపీ, బీజేపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు పి.రాజేష్, సతీష్, సి.వన్నప్ప, ఎం.చంద్రశేఖర్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

బాబు బినామీల కోసమే ప్రైవేటీకరణ

వైఎస్ఆర్సిపి కోటి సంతకాల సేకరణ

సంతకాల సేకరణ దృశ్యం

హిందూపురం టౌన్ అక్టోబర్ 23 ప్రభాతవార్త

తమ అధినేత వై ఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టగా నేటి కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయించడం వెనుక సీఎం చంద్రబాబు బినామీలే కారణమని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమం గురువారం పట్టణంలోని సద్భావన సర్కిల్ వద్ద వైఎస్సార్సీపి నిర్వహించింది వైఎస్సార్సీపి నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పొనుగంటి చైతన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, పేదల వైద్యానికి భరోసా కల్పించడంతో పాటు, పేద విద్యార్థులు అందరూ డాక్టర్లుగా కావాలనే సదుద్దేశంతో రాష్ట్రంలో భారీ సంఖ్యలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టారని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొన్ని కళాశాలల పూర్తి కూడా చేశారని, పేద విద్యార్థుల బాధలను అర్థం చేసుకున్న ఏకైక నాయకుడు జగన్అన్నారు. ఇప్పటికైనా ప్రైవేటీకరణ నిర్ణయాన్ని చంద్రబాబు వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు బలరామిరెడ్డి, జేబీవుల, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆసిఫ్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, రాష్ట్ర మహిళ

03ATP23_03ATP23.qxd 23-10-2025 PM 11:20 Page 1

తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన అనంతపురం రేంజ్ డీఐజీ

అనంతపురం, అక్టోబర్ 23, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి. ప్రభాకర్ రెడ్డి తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి పై చేసిన అవమానకర, అనుచిత వ్యాఖ్యలను అనంతపురం రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డా. షిముసి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

మేము ఆల్ ఇండియా సర్వీసెస్ సభ్యులమై, దేశం సేవ , భారత పౌరుల సేవ చేయడమే మా ప్రధాన ధ్యేయం గా ఉంటాయనీ, మతం, ప్రాంతం, కులం, వర్ణం మొదలైన వాటి తేడాలు మా సేవా ధోరణిని ఏమాత్రం ప్రభావితం చేయవు అని పేర్కొ న్నారు ఇలాంటి వ్యాఖ్యలు మా విధి నిర్వహణలో ఎటువంటి ఆటంకం కలిగించవనీ, మా నిబద్ధతను లేదా మనోధైర్యాన్ని దెబ్బతీయవనీ తెలిపారు. రాజ్యాంగం మరియు దేశములోని చట్టాలు మా దృష్టిలో అత్యున్నతమైనవనీ, మా చర్యలే మాటలకంటే బలంగా మాట్లాడతాయనీ పేర్కొన్నారు. ఒక ఐపీ ఎస్ అధికారి లేదా ఏ ప్రభుత్వ ఉద్యోగిని , అవమానకర భాషలో సంబోధించడం పరి పాలనా ప్రమాణాలకు విరుద్ధమని డీఐజీ హెచ్చరిం చారు." పోలీసు శాఖ ప్రజా శాంతి, భద్రత మరియు చట్టస్వతంత్రత కాపాడ టానికి నిరంతరం కృషి చేస్తుందనీ, ఈ విధమైన వ్యాఖ్యలు ప్రజలకు మా సేవాభావం మరియు నిబద్ధతను ఏమాత్రం ప్రభావి తం చేయ వనీ పేర్కొన్నారు. మేము మా పోలీస్ విధులను నిబద్ధతతో, నిష్పాక్షికంగా కొనసా గిస్తాము అని డీఏజీ వెల్లడించారు.

డీఐజీ డా. షిముసి

ఇంటింటి చెత్తసేకరణపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవ్
- కమిషనర్ బాలస్వామి

అనంతపురం అక్టోబరు23 ప్రభాతవార్త

నగరంలో ఇంటింటి చెత్తసేకరణ తప్పనిసరిగా చేపట్టాలని లేకుంటే శాఖా పరమైన చర్యలు తప్పవని పర్యవేక్షణ పారిశుద్ధ్య సిబ్బందిని కమిషనర్ బాల స్వామి హెచ్చరించాడు. సాధారణ పర్యవేక్షణలో భాగంగా గురువారం 66వ వార్డు సచివాలయ పరిధిలోని 4,5వ రోడ్డులో ఇంటింటి చెత్తసేకరణపై ఆయన ఆరా తీశాడు.

అదేవిధంగా 44,52 వార్డు సచివాయల పరిధిలో పారిశుద్ధ్య పనులను పరిశీలించి, రోడ్లకు ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని, చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలన్నాడు. అలాగే టవర్‌క్లాక్, కమలానగర్, కోర్టురోడ్డు,రామన్‌గర్ తదితరప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించి అనంతరం బళ్లారిరోడ్డులో వున్న అన్నా క్యాంటీన్‌ను సందర్శించి ప్రతి రోజూ నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని సంబంధిత నిర్వాహకులకు సూచిస్తూ, అల్పాహారం తింటున్న ప్రజలను అడిగి నాణ్యతపై ఆరా తీశాడు. పరిసరప్రాం తాన్ని శుభ్రంగా వుంచుకోవా లని, క్యాంటీన్ నిర్వా హకులు సమయపాలన పాటించాలని ఆదేశించాడు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వాహనా లు ఇంటింటికి వచ్చి చెత్తను సేకరిస్తున్నాయని ప్రజలు సంపూర్ణ పారిశుద్ధ్య నిర్వహ ణకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.



పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న కమిషనర్ బాలస్వామి

బుక్కపట్నం డైట్ టీచింగ్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఆదేశాల మేరకు బుక్కపట్నంలోని డిస్ట్రిక్ట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (డైట్)లో ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులను డిప్యూటేషన్ (ఫారిన్ సర్వీసు) ద్వారా భర్తీ చేయడం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరం కొరకు, ప్రభుత్వ/జిల్లా పరిషత్/ మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న అర్హత గల స్కూల్ అసిస్టెంట్లు తమ దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఈనెల 23వ తేదీ నుండి 29వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 30న దరఖాస్తుల స్క్రూటీనీ, నవంబర్ 5 నుండి 8 వరకు ఆన్‌లైన్ రాత పరీక్ష, పద్మావతి ఫలితాలు విడుదల చేస్తామని తెలిపారు. కావున దరఖాస్తు చేసే అభ్యర్థులకు 31-10-2025కి గరిష్ట వయస్సు 58 సంవత్సరాలు ఉండాలని, కనీసం 5 సంవత్సరాలు స్కూల్ అసిస్టెంట్‌గా సర్వీసు ఉండాలని, సంబంధిత సబ్జెక్ట్ మాస్టర్స్ డిగ్రీ (55 మార్కులతో), ఎంఇడి (55 మార్కులతో) తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ప్రావీణ్య ం కంప్యూటర్ నైపుణ్యం ఉండాల న్నారు. సంబంధిత వెబ్‌టోట్‌లో దరఖా స్తులు చేసుకోవాలన్నారు. ఇందుకోసం అనంతపురం జిల్లా విద్యా శాఖా ధికారి కార్యాలయంలో ఉన్న ప్రత్యేక కౌంటర్‌లో దరఖాస్తు ను, అన్ని విద్యా ర్హతల డాక్యుమెంట్లను గడువులోపు సంబంధిత హెచ్ఎం/ఎంఈఓ ద్వారా సమర్పించాలన్నారు. డిస్ట్రిక్ట్ ఇన్సిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (డైట్), బుక్కపట్నంలో ఉన్న ఖాళీల వివరముల కొరకు, ఏ పోస్టుకు ఏ విద్యార్హతలు ఉండాలి అన్న వివరముల కొరకు సంబంధిత బ్లాగ్ స్పాట్‌లో పొందాలని కోరారు.

నేడు, రేపు సైన్స్ ప్రాజెక్టులపై అవగాహన

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 23 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖలు దేశ వ్యాప్తంగా ప్రతిష్టత్మకంగా చేపట్టిన వికసిత "భారత్ బిల్డ్ థాన్ 2025 " అన్న సైన్స్ కార్యక్రమానికి అన్ని యాజమాన్యాల పాఠశాలల నుండి విద్యార్థులతో నూతన ఆలోచనలు శాస్త్రీయ పరిష్కారాలు, నూతన ఆవిష్కరణల నమోదు చేయించుటకు గాను సైన్స్ ఉపాధ్యాయులకు అవగాహన కల్పించి, సైన్స్ టీమ్స్ వివరాల నమోదు, ప్రాజెక్టుల ఎంపిక, సమర్పణ అన్న అంశంపై వివరాలు తెలుపుటకు గాను డివిజన్ వారీ అవగాహన సదస్సు స్థానిక సైన్స్ సెంటర్‌లో నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు, జిల్లా సైన్స్ అధికారి బాలమురళీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24న ఉదయం గుంతకల్ డివిజన్, మధ్యాహ్నం కళ్యాణదుర్గం డివిజన్, 25న ఉదయం అనంతపురం డివిజన్, మధ్యాహ్నం అన్ని ప్రైవేట్ యాజమాన్యాల ఉన్నత పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయుల కు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు సహాయకారులుగా ఆర్ఐపిఇఆర్ కళాశాల, స్థానిక డివి డిగ్రీ కళాశాల మరియు సివిఆర్ ఇంజనీరింగ్ కళాశాల తాడిపత్రి నుండి ఎంపికైన విద్యార్థులు వ్యవహరిస్తారన్నారు. కావున జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ప్రిన్సిపల్స్ తమ పాఠశాలల నుండి ఒక సైన్స్ ఉపధ్యాయున్ని తప్పక పంపాలని ఆదేశించారు.

మీరు తాగే మద్యం నాణ్యమైనదేనా తెలుసుకోండి
ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య

బుక్కరాయసముద్రం అక్టోబర్ 23 ప్రభాతవార్త

మీరు తాగే మద్యం నాణ్యమైనదేనా తెలుసుకోండి కల్తీ మద్యం గురించి అవగాహన కల్పించిన ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య,డిస్ట్రిక్ట్ ప్రోహి బిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ రామమోహన్‌రెడ్డి,అసిస్టెంట్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ శ్రీరాములు.గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో గాంధీనగర్‌లో ఉన్న గణేష్ వైన్స్, ఎస్‌వివిఎల్ వైన్స్‌తోపాటు 56 వైన్స్‌దుకాణాల్లో తనిఖీచేశారు. మీరు తాగే మద్యం నాణ్యమైనదేనా తెలుసుకోండి అంటూ వాటికి సంబందించిన పోస్టర్‌ను విడుదలచేసి పోస్టర్‌ను వైన్స్‌షాప్‌లముందు అతికింజేసి మద్యం కొనుగోలు చేసే వినియోగదారులకు ఎపి ఎక్సైజ్ సురక్ష యాఫ్‌ను సెల్‌ఫక్షన్‌లో డౌన్లోడ్ చేసుకోమని, ఈ యాఫ్ సహాయంతో సీసా మూత పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్‌చేయడం ద్వారా సదరు మద్యం ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్రేవరైజర్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా గుర్తింపు పొందినదా లేదా అని తెలుసు కోవచ్చని దీని ద్వారా ప్రజలే స్వయంగా మద్యం నాణ్యతను పరీక్షించవచ్చు అని ప్రజలకు నాణ్యమైన మద్యం, కల్తీ మద్యం గురించి అవగాహన కల్పించారు.బెల్ట్ షాపు లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు పి. నాగనునీత ఎక్సైజ్ సిఐ,సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

వినియోగ దారులకు కల్తీ మద్యం గురించి అవగాహన కల్పిస్తున్న అధికారులు

క్యాట్ మొదటి లెవెల్ ఫలితాలలో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 23 ప్రభాతవార్త

సెప్టెంబర్ 16వ తేదీన నిర్వహించిన క్యాట్ మొదటి లెవెల్ పరీక్షలలో అనంతపురం జోన్‌కు చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు అత్యధికంగా రెండవ లెవల్‌కు సెలెక్ట్ అయ్యారని అనంతపురం జోన్ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. పటిష్టమైనటువంటి పాఠ్యప్రణాళిక మరియు అత్యంత నైపుణ్యం కలిగినటువంటి ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి ఇంతటి ఘనవి జయం సాధ్యమైనదని తెలియజేశారు. క్యాట్ మొదటి లెవెల్ పరీక్షలలో భాగంగా మ్యాథమెటిక్స్ సబ్జెక్టు లో 708 మంది విద్యార్థులు, ఫిజిక్స్ సబ్జెక్టులో 446 మంది విద్యా ర్థులు, కెమిస్ట్రీ సబ్జెక్టులో 754 మంది విద్యార్థులు రెండవ లెవెల్‌కు అర్హత సాధించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జోనుకు చెందిన ప్రిన్సిపల్స్, కోఆర్డినేటర్స్, డీన్లు, ఉపాధ్యాయులు, ఏవోలు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సత్తా చాటిన విద్యార్థులతో ఏజీఎం సుబ్బారెడ్డి

ఒక్కరోజుతోనే సరిపెడుతారా.. నిరంతర ప్రక్రియగా కొనసాగాస్తారా..?
- పెన్నానదిలో అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత - జిల్లా ఎస్పీ జగదీష్ తనిఖీ మరుసటిరోజే అక్రమ ఇసుక ట్రాక్టర్లపై పోలీసుల దాడులు

పామిడి, అక్టోబర్ 23 ప్రభాతవార్త

పెన్నానది పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత కార్యక్రమాన్ని పోలీసులు కేవలం ఒక్కరోజుతోనే సరిపెడుతారా.. లేక నిరంతర ప్రక్రయగా కొనసాగిస్తారా.. అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పెన్నానదిలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న.. తరలించేందుకు వెళ్తున్న ట్రాక్టర్లను గురు వారం పట్టుకున్న పోలీసులు వాటిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పెన్నానది పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా నిరంతరం కొనసాగుతుండగా అక్రమ ఇసుక రవాణా దారులకు కాసులపంట పండు తోందన్నది పలువురి వాధన. ఇసుక అక్రమ రవాణాదారుల వ్యాపారం మూడు పువ్వులు అరు కాయలుగా విరాజిల్లుతుండగా మామూళ్ళ మత్తులో జోగుతున్న అనేకమంది పోలీసులు సైతం అక్రమ ఇసుక రవాణాదా రులకు అండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. ప్రతిరోజూ వందకుపైగానే ట్రాక్టర్లు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నప్పటికీ పట్టించుకోని పోలీసులు జిల్లా ఎస్పీ జగదీష్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన మరుసటిరోజే పెన్నానదిలో దాడులు చేపట్టి ఇసుకను తరలిం చుకుపోతున్న, తరలించేందుకు వెళ్తున్న ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించటం గమనార్హం. పోలీస్ ఉన్నతాధి కారులు ఇసుక అక్రమ రవాణా పై దృష్టిని కేంద్రీకరించి ఏదో మొక్కుబడిగా కాకుండా అనునిత్యం ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లపై మెరుపు దాడులు నిర్వహిస్తూనే అక్రమ ఇసుక రవాణా దారుల ఆగడాలకు కళ్ళెం వేసి పెన్నానది పరివాహక ప్రాంతాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనావుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

పోలీస్‌స్టేషన్‌లో పట్టుపడ్డ అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లు.

విభిన్న ప్రతిభావంతులకు అండగా నిలుద్దాం..!

ఆత్మకూరు అక్టోబర్ 23 ప్రభాతవార్త

సమాజంలో నేటికి వివక్షకు గురవుతున్న వారిలో విభిన్న ప్రతిభావంతులని,

వారికి అండగా నిలిస్తే ఉన్నతా శిఖరాలకు ఎదుగుతారని రాప్తాడు నియోజకవర్గ వాల్మీకీ సాధికారత కమిటీ అధ్యక్షులు కందుల ఓబుళపతి పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రంలో విభిన్న ప్రతిభావంతులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న కందుల ఓబుళపతి ప్రగతి వికలాంగుల మండల సమైఖ్య ఆధ్వర్యంలో వికలాంగుకు స్పందించు-సాయం అందించు కార్యక్రమంలో భాగంగా వందమంది వికలాంగ లకు హుండీను వితరణ చేశారు.ఈ సందర్భంగా వాల్మీకీ సాధికారత కమిటీ అధ్యక్షులు ఓబుళపతి మాట్లాడు తూ వికలాంగులు సకలాంగులతో పాటు అన్ని రంగాల్లో పోటీపడుతూ సమానంగా రాణిస్తురన్నారు. సకలాంగులతో పాటు పోటీపడుతూ సమాజంలో గౌరవంగా జీవిస్తూన్నందుకు అభినందనలు తెలిపారు. కష్టంలో ఉన్న వారికి అన్ని వేళలో సహాయం అందించుటకు ముందు ఉంటానని వికలాంగులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీటీ సెక్టార్ టీం లీడరు ఎల్లమ్మ,ఆత్మకూరు మండల గ్రూప్ ఆర్గనైజర్ వీరభద్ర,మండల సమైఖ్య నాయకులు రాధమ్మ,కామాక్షమ్మ, మణెమ్మ, నరసింహులు, గంగన్న,తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు హుండీలను అందిస్తూన్న వాల్మీకీ సాధికార కమిటీ అధ్యక్షులు కందుల ఓబుళపతి

.ప్రభుత్వ ఆస్తులను నిలువు దోపిడి చేసేందుకే పిపిపి విధానం
- 28న జరిగే ర్యాలీలను జయప్రదం చేయండి - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, అక్టోబర్ 23 ప్రభాతవార్త

రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను పిపిపి విధానం ద్వారా ప్రైవేట్ పరం చేసి ప్రభుత్వ ఆస్తులను నిలువు దోపిడి చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు భారీ స్కామ్‌కు తెర తీస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన ప్రజా ఉద్యమంలో భాగంగా ఈ నెల 28న అన్ని నియోజకవర్గ కేంద్రాలలో నిర్వహించే ర్యాలీలకు సంబంధించి పోస్టర్లు జిల్లా వైసిపి కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీంలతోపాటు ప్రజా ప్రతినిధులు, నేతలతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసిపి పాలనలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో రాష్ట్రంలో ఒకేసారి 17 మెడికల్ కళాశాలల నిర్మాణం చేపట్టి ఐదు కళాశాలలను అందు బాటులోకి తీసుకొచ్చారన్నారు. మొరో రెండు కళాశాలలు ప్రారంభానికి సిద్ధంగా ఉంచారన్నారు. అయితే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అయ్యాక ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు జీవో ఇచ్చారని విమర్శించారు. పిపిపి విధానంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తే పేద విద్యారులకు మెడికల్ సీట్లతోపాటు పేదలకు వైద్యం దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిపిపి విధానానికి వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ ఆదర ణలబి.స్తోం దన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురా వడంలో భాగంగా ఈ నెల 28న అన్ని నియోజకవర్గ కేంద్రాలలో వైసిపి ఆధ్వర్యం లో ర్యాలీలు చేపట్టడం జరుగుతోందని, ప్రజలంతా స్వచ్ఛందంగా ర్యాలీలో భాగ స్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చా రు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ప్రైవేటీకరణ ఆపే వరకు వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో చేపడుతున్న పోరాటాలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

పిపిపి విధానం అమలైతే నష్టపోయేది పేదలే
- వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి

అనంతపురం సిటీ, అక్టోబర్ 23 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరిస్తే నష్టపోయేది పేదలేనని వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైసిపి ఆధ్వర్యంలో చేపడుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నగరంలోని 24వ డివిజన్‌లో స్థానిక కార్పోరేటర్ సంపంగి రామాంజినేయులు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి పిపిపి విధానం పట్ల ప్రజలకు జరిగే నష్టాన్ని వివరిస్తూ ప్రజల నుంచి నిర్ణయానికి వ్యతిరేకంగా సంతకాలను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర అధ్యక్షులు వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆ దేశాల మేరకు కోటి సంతకాల కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోం దన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు ప్రజల నుంచి వ్యతి రేకత వ్యక్తం అవుతోందని, స్వచ్ఛందంగా సంతకాల సేకరణ లో ప్రజలు పాల్గొంటుండటమే ఇం దుకు నిదర్శనం అన్నారు. కార్య క్రమంలో వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే చిరంజీవి, విద్యార్థి విభాగం జిల్లా ఉపా ధ్యక్షు లు వెంకటేష్, వైఐసిపి నాయకులు శ్రీనివాసులు, నాగేంద్ర, సాకే శంకర్, మధు, సంగమేష్, నారాయణ, బాబు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి సంతకాలు సేకరిస్తున్న వైసిపి నేతలు

అండర్-19 రెజ్లింగ్‌లో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు
- అభినందించిన డివైఇఓ వెంకటరమణ నాయక్

అనంతపురం సిటీ, అక్టోబర్ 23 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి అండర్-19 రెజ్లింగ్ పోటీలలో జిల్లా క్రీడాకారులు గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమని డివైఇఓ వెంకటరమణనాయక్ అభినందించారు. ఈ నెల 21 నుంచి 23 వరకు ఎన్టీఆర్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 రెజ్లింగ్ పోటీలలో జిల్లా క్రీడాకారులు ప్రతిభను కనబర్చి గోల్డ్ మెడల్ సాధించడంతోపాటు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాకు చెందిన శాంతు 86 కేజీలు, రాణి 55 కెజిల విభాగంలో రాణించి గోల్డ్ మెడల్ సాధించారు. అదే విధంగా రాజేష్ 130 కెజిలు, శ్రీనాథ్ 82 కెజిల విభాగంలో ప్రతిభ కనబర్చి సిల్వర్ మెడల్ సాధించారు. అదే విధంగా స్పందన 59, అరుణ 67 కెజిలు, సందీప్ 74 కెజిలు, గణేష్ 79 కెజిలు విభాగంలో రాణించి బ్రౌంజ్ మెడల్ సాధించారు. జాతీయ స్థాయి పోటీలకు శాంతు, రాణి లు ఎంపికయ్యారు. క్రీడాకారు లను డివైఇఓ వెంకటరమణ నాయక్ తోపాటు ఎస్జిఎఫ్ కార్యదర్శిలు శ్రీనివాసులు, శకుంతల, లక్ష్మీనారాయణ, సుహాసిని, రాఘవేంద్ర, మహాలక్ష్మి, సాయిలు అభినందించారు.

రెజ్లింగ్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న డివైఇఓ వెంకటరమణ నాయక్

అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలి
- క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్ ఆనంద్

అనంతపురం సిటీ, అక్టోబర్ 23 ప్రభాతవార్త

అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడమే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ క్రీడాకారులకు సూచించారు. కేలో ఇండియా ఫెన్సింగ్ పోటీలలో అండర్-14 ఛాంపియన్ షిప్‌గా నిలిచిన మెగాతోపాటు ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్ షిప్స్‌కు ఎంపికైన క్రీడాకారులు గురువారం జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను కలిశారు.

ఈ సందర్భంగా అండర్-14 పెన్సి ంగ్ విభాగంలో ఛాంపియన్ షిప్‌గా నిలిచి వెండి పతకం సాధించిన మెగ తోపాటు ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు జిల్లా నుంచి ఎంపికైన 7 మంది క్రీడాకారులను కలెక్టర్ ఆనంద్ అభినందించారు. ఆయా పోటీలలో రాణించి జిల్లా కు గుర్తింపును తీసుకురా వాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిణి ఎస్ఎం మంజుళ, కేలో ఇండియా పెన్సింగ్ కోచ్ లక్ష్మిదేవిలు పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

తుఫాన్ వల్ల అరటితోట నేలమట్టం
- కోతకు వచ్చిన అరటితోట తీవ్రంగా నష్టపోయిన రైతు

ఆత్మకూరు అక్టోబర్ 23 ప్రభాతవార్త

తుఫాన్ ప్రభావంతో కోతకు వచ్చిన అరటిపంట నేలమట్టం కావడంతో ఆత్మకూరుకు చెందిన లక్ష్మన్న అనే రైతు తీవ్రంగా నష్టపోయ్యాడు. తనకు ఉన్న ఆరు ఎకరాల్లో అరటిపంట సాగు చేసి,కోత దశకు తీసుకువచ్చాడు. అయితే ప్రస్థుతం తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు పంట మొత్తం నేలకూలింది.తుఫాన ధాటికి లక్షల రూపాయాలు పెట్టుబడులు నీళ్లలో కలిశాయని,ఎన్నో ఆశలతో సాగుచేసిన పంట ఒక్క రాత్రిలోనే నేలమట్టం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ సందర్భంగా రైతు లక్ష్మన్న మాట్లాడుతూ ఎన్నో ఆశలతో ఆరు ఎకరాల్లో అరటి పంటను సాగుచేశానని మంచి దిగుబడి సాధించాలని పంటకు అప్పులు చేసి ఎకరానికి 2 లక్షల రూ పాయల ప్రకారం దాదాపు మొత్తం 13 లక్షల మేర పెట్టుబడి పెట్టానని అవేద న వ్యక్తంచేశాడు.చేతికి వచ్చిన పంట రెండు రోజులగా కురుస్తున్న వర్షాలకు అరటి చెట్లు కూలిపోవడం చూసి రైతు కన్నీరు మున్నీరుగా విలపించారు. నష్టపోయిన పంటను రెవె న్యూ,సచివాలయ సిబ్బంది పరిశీలిం చారు. అకాల వర్షాల వల్ల నష్టపో యిన రైతులను ఆదుకోవాలని మండల రైతన్నలు ప్రభుత్వాన్ని కోరారు.

తుఫాన్ ప్రభావానికి నేలకూలిన అరటిపంట

నష్టపోయిన పంటను పరిశీస్తున్న సచివాలయ సిబ్బంది,రైతు లక్ష్మన్న

విద్యుత్ శాఖ పరపతి సంఘం సెక్రటరీపై చర్యలు తీసుకోవాలి

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త

అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న విద్యుత్ శాఖలో పని చేసే సీనియర్ అసిస్టెంట్, విద్యుత్ శాఖ పరపతి సంఘం కార్యదర్శి రాఘవేంద్ర హర్షపై చర్యలు తీసుకోవాలని యాంటీ కరెప్షన్ క్రైం అండ్ హ్యూమన్ ప్రొటెక్షన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ రోషన్ రబ్బాజ్ డిమాండ్ చేశారు. గురువారం విద్యుత్ శాఖ ఎస్ఈ శేషాద్

04ATP23_04ATP23.qxd 23-10-2025 PM 11:14 Page 1

గ్రామాల అభివృద్ధికి 6.84 కోట్లు మంజూరు - ఎమ్మెల్యే సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, అక్టోబర్ 23, ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధికి రహదారులే చిహ్నాలు అని అందులో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో నియోజవర్గంలోని 6 మండలాలకు కలిపి మొత్తం 119 సీసీ రోడ్ల కి రూ. 6కోట్ల 83 లక్షల 50 వేల నిధులు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో పుట్టపర్తి నియోజ కవర్గానికి ఈ నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ పనులను 100 శాతం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ పథకం నిధుల ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం ఈ నిధులు ఖర్చు చేయనున్నారు. గ్రామాలకు మెరుగైన రహదారుల సౌకర్యాన్ని కల్పించి గ్రామాల్లోనీ కాలనీలకు వెళ్ళే రోడ్లు నిర్మించాలని భావించిన స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 మాసాల్లో డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గ్రామాల అభివృద్ధికి రహదారులే నాగరికతకు చిహ్నాలు అంటూ నియోజకవర్గంలో సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే పల్లె సింధూర పెద్ద పీట వేశారు. గత ఏడాది 2024 అక్టోబర్‌లో కూటమి ప్రభుత్వం పుట్ట పర్తి నియోజకవర్గానికి రూ .6 .20 కోట్లు మంజూరు చేయ, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో అదనంగా రూ.2 కోట్లు, రెండు కలిపి మొత్తం రూ.8 కోట్ల 20 లక్షలు గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ,డ్రైనేజీ వ్యవస్థ పటిష్టం చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వం లో గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయకుండా నిర్లక్ష్యం చేసింది. కొత్తచెరువు మండలానికి 29 పనులకు రూ.1.46 కోట్లు, బుక్కపట్నం మండలం 15 పనులకు 1కోటి,పుట్టపర్తి రూరల్‌కు 9 పనులకు రూ. 1కోటి, నల్లమాడ మండలానికి 21 పనులకు కోటి 10లక్షలు,ఓడి చెరువు మండలానికి 19 పనులకు 1కోటి 17 లక్షలు, ఆమడగూరు మండలానికి 26 పనులకు 1కోటి పది లక్షలు నిధులు మంజూరు అయ్యాయి.

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

"జె" బ్రాండ్ విక్రయాలతో నకిలీ మద్యాన్ని విక్రయించిన ప్రతిపక్షం నీతులు చెబుతోంది

- నకిలీ మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయించిన ప్రతిపక్షానికి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత ఉందా..? - నకిలీ మద్యాన్ని గుర్తించే క్యూఆర్ కోడ్ విధానాన్ని తీసుకువచ్చిన ప్రభుత్వం - మద్యం మాఫియా నిందితులు మిథున్ రెడ్డి,చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లను తొలగించే ధైర్యం ఉందా..? - నకిలీ మద్యం పై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు ఘాటు విమర్శలు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

"జె" బ్రాండ్ మద్యం విక్రయాలతో మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడిన ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నకిలీ మ ద్యం విక్రయాలపై చేస్తున్న విమర్శలు దయ్యాలు వేదాలు వల్లిం చినట్లే ఉందని, మద్యం మాఫియా నిందితులు మిథున్ రెడ్డి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లను పార్టీ నుండి సస్పెండ్ చేసే దమ్ము ప్రతిపక్ష నేతకు ఉందా..? అని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఘాటుగా సవాలు చేశారు. గురువారం ప్రజా వేదికలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, ఇటీవల విశాఖపట్నంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గూగుల్ సంస్థను ఆహ్వానించి 1,37 వేల కోట్ల భారీ పెట్టుబడితో సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జీనించుకోలేక నకిలీ మద్యమంటూ విమర్శలు చేస్తోందని ఎమ్మెల్యే తీవ్రంగా ఆక్షేపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రత్యేక మద్యం పాలసి తీసుకువచ్చి నాణ్యమైన మద్యం విక్రయాల పాలసీని తీసుకువచ్చిందని, ప్రతి గ్రామంలోనూ ఏపీ ఎక్సయిస్ సురక్ష యాప్ ప్రతి షాపుల విక్రయించే మద్యం సీసాలపై క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి మద్యం నకిలీదా..? అసలుదా ..? తెలుసుకోవచ్చని, అలాగే మద్యం ధరను కూడా ప్రజలు తెలుసుకునేందుకు ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా క్యూఆర్ కోడ్ ద్వారా మెట్లీ మద్యం గుర్తించే విధానాన్ని విలేకరులకు ప్రత్యక్షంగా వివరించారు. ఈ ఎక్సైజ్ యాప్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. ఇంత పారదర్శకంగా న్యాయమైన మద్యాన్ని ప్రభుత్వం విక్ర యిస్తుంటే ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కడుపు మంటతో కుట్ర పూరితమైన విమర్శలు చేస్తోందని ఎమ్మెల్యే మండిపడ్డారు. ముల కల చెరువులో బయటపడ్డ నకిలీ మద్యం తాయరీలో జనార్ధన్ రావు, జోగి రమేష్, జయ చంద్రారెడ్డి, సుబ్రహ్మ ణ్యం నాయుడులు గత వైసీపీ ప్రభుత్వం నుంచే నకిలీ మద్యం తయారు చేసి వాటి ద్వారా సొమ్ము చేసుకున్నారని ఆరోపిం చారు. జనార్దన్‌రావును పార్టీ నుండి సస్పెండ్ చేసి నిజాయి తీని ప్రతిపక్షాలు గుర్తించాలన్నారు. మద్యం మాఫియా నిందితులైన మిథు న్‌రెడ్డి చెవి రెడ్డి భాస్కర్ రెడ్డిలను పార్టీ నుండి తొలగించే దమ్ము ప్ర తిపక్ష నేతకు ఉందా అంటూ ఘాటుగా ప్రశ్నించారు. ప్రతిపక్ష పాలనలో నకిలీ ఈ మద్యం సేవించిన పేద ప్రజలు ఎందరో అనారోగ్యాలకు గురి కావడంతో పాటు కిడ్నీల సమస్యతో ఎంత బాధ పడ్డారో గమనించాలని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని అనారో గ్యాలకు కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్సలు చేయిం చుకున్న ఎంతోమంది పేదలకు కోట్ల తిరుపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులను మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప మనసును ప్రజలు కొనియాడు తున్నారని అన్నారు. ప్రజల్లో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే జీవించుకోలోకే ఈ విమర్శలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి రమేష్,మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు, పి ఆర్ తిప్పేస్వామి, శివన్న, ధనుంజయ కంబదూరు శ్రీరాములు పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్ ఆధారంగా నకిలీ మద్యాన్ని గుర్తించే విధానాన్ని వివరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

ముందుగానే వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం

వరి రైతులకు ఎమ్మెల్యే కాలవ భరోసా

కనేకల్లు అక్టోబర్ 23 ప్రభాతవార్త

సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించి రైతులను తప్పక ఆదుకుంటామని శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. కనేకల్ మండలం, గంగలాపురం హెచ్ఎల్సి ఆయకట్టు కింద సాగైనా పంటలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయకట్టు దారులను ఉద్దేశించి కాలవ మాట్లాడుతూ...తుంగభద్ర ప్రాజెక్టు గేట్లు దెబ్బతిన్న పరిస్థితుల్లో 80 టీఎంసీల నీరు నిల్వ చేయాలని అధికారులు చెప్పడంతో రైతాంగంలో ఆరంభంలో ఆందోళన వ్యక్తమయిం దన్నారు. రైతులు పంటలు పండించుకోవడానికి అవసరమైన నీరు ఇవ్వడంతో పాటు అవసరమైన ఏర్పాటు పూర్తిస్థాయిలో చేయగలిగామన్నా రు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆరోజు నీటిపారుదల నిపుణులు కన్నయ్య నాయుడునీ పంపించి సకాలంలో గేట్ల సమస్యను పరిష్కారం చేయడం వల్ల నీటిని నిల్వ చేయగలిగామన్నారు.

ఆ రకంగా ముఖ్యమంత్రి చొరవతో ఈ రోజు రైతుల పంటలు కాపాడగలిగామన్నారు. ఈరోజు పంటలు చూస్తా ఉంటే చాలా ఆనందంగా ఉందన్నారు. పంట దిగుబడులను అమ్ముకోవడానికి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరడం జరిగిందన్నారు. ఇప్పటికే 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయటానికి జిల్లా అధికారులకు అవసరమైన అనుమతులు ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామ న్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కనీసం మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి ము ందుగానే ఏర్పాట్లు చేస్తునా ్నమన్నారు. ఈసారి ఆరం భంలో అనుకోకుండా యూరి యా కష్టాలు వచ్చిన కేంద్రం లోనూ, రాష్ట్రంలోనూ డబల్ ఇంజన్ కూటమి సర్కార్ అధికారంలో ఉండడం వల్ల సమస్యను త్వరగా పరి ష్కరించడం జరిగింద న్నారు. ము ఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ ఏ రాష్ట్రానికి ఇవ్వనంత ఎక్కు వ మోతాదులో మనకు యూరియా కేటాయించడంతో సమస్యను అధికమించడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం వల్లే రైతులకు ఇన్ని రకాల ప్రయోజనాలు చేకూ రుతు న్నాయని వివరించారు. రైతులందరూ కూడా కూటమి ప్రభుత్వానికి చేదోడు, వాదోడుగా నిలవాలని సూచించారు. రైతులు నిండు మనసుతో ఆశీర్వాదాలు అందజేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలేప్ప, ఆనంద రాజు, బిటి రమేష్, సర్పంచ్ జయరాం చౌదరి చాంద్బాషా తదితరులు పాల్గొన్నారు.

వరి పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలవ

ఎక్సైజ్ సురక్ష యాప్ డౌన్లోడ్ చేసుకోండి నకిలీ మద్యం ని అరికట్టండి

మద్యం వినియోగదారులకు ఎమ్మెల్యే కాలవ సూచన

కనేకల్లు అక్టోబర్ 23 ప్రభాతవార్త

నకిలీ మద్యాన్ని నిరోధించడంలో కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాణ్యమైన మద్యాన్ని వినియోగదారులకు అందించాలనే ఉద్దేశంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వినియోగిస్తోందన్నారు. కనేకల్లు మండల కేంద్రంలో ఎక్సైజ్ అధికారులతో కలిసి గురువారం ఆయన ఓ మద్యం దుకాణంలో ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ పని తీరు గురించి క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా పరిశీలించారు. ఈ యాప్ ప్రయోజనాలను సెల్ ఫోన్ ద్వారా స్కాన్ చేసి ఆయనే పరిశీలించారు. నాణ్యమైన మద్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పొందగలుగుతున్నామా లేక అది నకిలీ మద్యమా అనే విషయాన్ని ఈ యాప్ ద్వారా వినియోగదారులు తెలుసుకొనే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ యాప్ ప్రయోజనాల గురించి వివరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని సిద్ధం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ఎవరైనా వాళ్ల సెల్ ఫోన్ లో ఇన్ స్టాల్ చేసుకోవచ్చన్నారు. మద్యం దుకాణానికి వెళ్లి బాటిల్ పై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తేఆ మద్యం తయారీ సంస్థ సరఫరాదారులు ఎప్పుడు ఎక్కడ తయారు చేశారు ప్రభుత్వ ధర తదితర వివరాలన్నీ కనిపిస్తాయన్నారు. దాంతో నకిలీ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయడం తో పాటు నాణ్యమైన ప్రభుత్వ మద్యాన్ని నిర్ణయించిన ధరకు వినియోగదారుడు పొందగలిగే వెసు లుబాటు లభిస్తుందన్నారు. నకిలీ మద్యం అమ్మకాలను పూరి ్తగా నిరోధించడానికి ఈ యాప్ ఎంతగానో ఉపకరిస్తుం దన్నారు. గత ఐదు సంవత్స రాల జగన్మోహన్ రెడ్డి పరిపాల నలో నకిలీ బ్రాండ్లు వేలమంది ప్రాణాలు హరించాయన్నారు. లక్షలాదిమంది మంది ప్రజల ఆరోగ్యాలతో చలగాటం ఆడుకున్న ఆనాటి పాలకులను చూశామని నాటి పరిస్థితిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప క్లస్టర్ ఇంచార్జ్ ఆనందరాజులు బసవరాజు ఆది ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మద్యం సురక్ష యాప్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలవ

మున్సిపల్ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే జె.సి

మున్సిపల్ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 23 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మున్సిపల్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని అండర్ డ్రైనేజి, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి వసతి, తదితర పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల నుండి వచ్చే వినతులను అధికారులు వెంటనే పరిష్కరించాలని, కార్యాలయం చుట్టూ తిప్పుకోవద్దని సూచించారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రతిరోజు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

మండలంలో ఎన్‌టిఏ సభ్యత్వ నమోదు కార్యక్రమం

తనకల్లు, అక్టోబర్ 23 ప్రభాతవార్త

తనకల్లు మండల కేంద్రంలో గురువారం మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ఎన్‌టిఏ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. తనకల్లు మోడల్ ప్రైమరీ స్కూల్, నల్లగుట్లపల్లి, బొంతల పల్లి, చీకటిమాను పల్లి, మార్పురివాండ్లపల్లి, ముత్యాల వాండ్లపల్లి గ్రామాల్లో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు కార్యదర్శి పి.శివశంకర్ మాట్లాడుతూ సకాలంలో పిఆర్‌సి, డిఎ, అరియర్స్ సరెండర్ లీవులు మంజూరు చేయాలని తెలియజేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డిఎ పట్ల కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి లలితమ్మ, మండలంలోని వివిధ గ్రామాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్‌టిఏ సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్న మండల విద్యాధికారి

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణలో కూటమి ప్రభుత్వ కుట్రలను తిప్పికొడదాం

సమన్వయకర్త తలారి రంగయ్య - మద్యం బాటిల్ పై అదనపు 30 రూపాయలు ఎవరి జేబులోకి వెళ్తున్నాయి - బిటిపి కాలువ మట్టిని అమ్మేసుకుంటున్న ఎమ్మెల్యే

బ్రహ్మసముద్రం అక్టోబర్ 23 ప్రభాతవార్త:

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య పిలుపునిచ్చారు. గురువారం బ్రహ్మసముద్రం మండలం మామ దూరు గ్రామంలో మండల కన్వీనర్ పాల బండ్ల చంద్రశేఖర్ ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య, నియోజ కవర్గ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ ముఖ్య అతిథులుగా హాజరై య్యారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ పేదలకు వైద్యం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో వైఎస్ఆర్సిపి హయాంలో కొత్త మెడి కల్ కళాశాలలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ గొప్ప ఆశయానికి తూట్లు పొడిచి వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు ప్రయత్నాలు చేస్తోందని మండిపడ్డారు. దీనివలన గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్న నాణ్యమైన ప్రభుత్వ వైద్య సేవలు కనుమరుగు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు సొంత డబ్బులు, సొంత నిధులని డబ్బా కొట్టుకుంటూ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచి ఏడాదిన్నర సంవత్సరం గడిచిన నియోజకవర్గంలోని ఒక్క గ్రామంలోనైనా బోరు గానీ, వీధి లైట్లు గానీ, రోడ్డు గానీ వేశారా అని సురేంద్ర బాబును సూటిగా ప్రశ్నించారు. ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో బెల్టు షాపులను ఏర్పాటు చేసి, ప్రతి బాటిల్ పైన ఎమ్మార్పీ రేటు కంటే అదనంగా 20 రూపాయల నుండి 30 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని, ఆ విధంగా వసూలు చేసిన డబ్బంతా ఎమ్మెల్యే సురేంద్ర బాబు కు చేరుతుందని అన్నారు ఎమ్మెల్యే బీడీపీ కాలువ పనులు అడ్డుపెట్టుకొని ప్రతిరోజు మట్టిని దోచుకుం టున్నాడని టిప్పర్ల ద్వారా మట్టిని తరలించే అధికారం ఎవరిచ్చారు అని మండిపడ్డారు కళ్యా ణదుర్గం నియోజకవర్గం లోని భైరవాణి తిప్ప ప్రాజెక్టుకు నియోజకవర్గంలోని 114 చెరువులకు సాగునీరు అందించే పనులు చేయకుం డా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెప్పు పొంద డానికి కుప్పంకు సాగు నీరు తరలించే పనులను వేగవంతంగా చేశారని కళ్యాణ దుర్గం అభివృద్ధి చేస్తానని మాటల్లోనే గాని చేతల్లో చేయడం లేదని మండిపడ్డారు. కోటి సంతకాల సేకరణ ద్వారా మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లి ప్రైవేటీకరణను కలిసి కట్టుగా వైద్యం అన్నది ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళిపోతుందని అన్నారు రాబోయే ఏ ఎన్ని కలలోనైనా వైయ స్సార్సీపి జెండా ఎగరవే సేందుకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు స్థానిక వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమంలో కార్యకర్తల దృశ్యం

సమావేశంలో ప్రసంగిస్తున్న సమన్వయకర్త తలారి రంగయ్య.

సిమ్స్ వైద్యశాల ప్రారంభోత్సవానికి మంత్రి, ఎమ్మెల్యేలను ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, అక్టోబర్ 23 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన సాయినాథ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) వైద్యశాల ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు మాజీ ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి ఆహ్వానించారు. గురువారం మ ంత్రి క్యాంపు కార్యాలయంలో సత్యకుమార్ యాదవ్‌ని, ఎమ్మె ల్యేలు కందికుంట, పరిటాల సునీత క్యాంపు కార్యాల యాల్లో మాజీ ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 26న అనంతపురం జిల్లా కేంద్రంలో సిమ్స్ నూతన వైద్యశాల ప్రారంభోత్సవానికి రావాలని మంత్రి, ఎమ్మెల్యేలకు ఆహ్వాన పత్రికలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి అందజేసి ఆహ్వానిం చారు. మాజీ ఎమ్మెల్యేతోపాటు డాక్టర్ అశ్వర్థరెడ్డి, మెడల్ నిర్వాహకులు మధుసూధన్‌రెడ్డి, కౌన్సిలర్ రంగారెడ్డి, ఎంపిపి రాము, మాజీ ఎంపిపి చక్రధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్ యాదవ్‌కి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న సిద్దారెడ్డి

ఎమ్మెల్యే పరిటాల సునీతను ఆహ్వానిస్తున్న సిద్దారెడ్డి

బెలుగుప్ప, శీర్పి చెరువులకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి నీరందించాలి

- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

బెలుగుప్ప, అక్టోబర్ 23 ప్రభాతవార్త

బెలుగుప్ప, శీర్పి చెరువులకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి నీరందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశం చారు. గురువారం ఉరవకొండ నియోజకవర్గం బెలుగుప్ప మండలం శీర్పి చెరువు, బెలుగుప్ప చెరువులకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి పంపింగ్ స్టేషన్ 9, 10 ద్వారా చెరువులకు నీరు వెళ్లే కాలువను శీర్పి గ్రామం వద్ద అధికారులతో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. జీడిపల్లి రిజర్వాయర్ నుండి పంపింగ్ స్టేషన్ 9, 10 ద్వారా బెలుగుప్ప, శీర్పి చెరువులకు నీరందించాలని, తమ ప్రభుత్వం అన్ని చెరువులకు నీరందించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ గుంతకల్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస నాయక్, డిఈ వెంకటరమణ, ఏఈఈ ఏ.సుదర్శన్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంపింగ్ స్టేషన్ కాలువలను పరిశీలిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

20రోజుల్లో రాప్తాడు రైల్వే ఓవర్ బ్రిడ్జిపై రాకపోకలు ప్రారంభిస్తాం

- గత ప్రభుత్వ నిర్వాకం వల్లే ఇంత ఆలస్యమైంది.. ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, అక్టోబర్ 23 ప్రభాతవార్త

గత 8ఏళ్లుగా వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిన రాప్తాడు రైల్వే ఓవర్ బ్రిడ్జి మీద.. 20 రోజుల్లో రాకపోకలు ప్రారంభిస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. గురువారం జాతీయ రహదారి అధికారులు, కాంట్రాక్టర్లు, టిడిపి నాయకులతో కలిసి ఆమె రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ప్రస్తుతం పనులు ఎంతవరకు వచ్చాయి, ఎప్పటిలోగా రాకపోకలు ప్రారంభిస్తారన్న అంశాల గురించి అధికారులను అడిగి తెలుసు కున్నారు. పనులను వేగవంతంగా చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. 2017లో అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఈ బ్రిడ్జి మంజూరైం దన్నారు. మొత్తం రూ.74 కోట్ల నిధులు కూడా విడుదల చేసినట్లు చెప్పారు. అయితే పాత కాంట్రాక్టర్ రూ.49 కోట్ల వరకు పనులు చేసి ఆ తర్వాత ఆలస్యం చేశారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో దీని గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. మరో 20 రోజుల్లో ఈ బ్రిడ్జి మీదుగా రాకపోకలు కూడా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. దాదాపు 8 ఏళ్ల సమస్యకు మరో 20 రోజుల్లో పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు.

రాప్తాడు ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చూపుతున్న పరిటాల సునీత

ఎమ్మెల్యే పరిటాల సునీతతో టిడిపి నాయకులు

సి.జి. ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

- జలహారతిలో పాల్గొన్న ఎమ్మెల్యే

తనకల్లు, అక్టోబర్ 23 ప్రభాతవార్త

ఈ ఏడాది కురిసిన వర్షాలకు తనకల్లు మండలంలోని సి.జి. ప్రాజెక్ట్ పూర్తిగా నిండడంతో గురువారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం జలహారతి నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురిసిన వర్షాలకు ప్రాజెక్ట్ పూర్తిగా నిండిపోయిందని, ఈ ఏడాది మండల పరిధిలోని రైతుల వ్యవసా